ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
శుక్రవారం 11 జూలై 2025



క్రీడా శిక్షణకు దరఖాస్తులు

పెద్దపల్లి కల్చరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పలు క్రీడాంశాలలో శిక్షణ కోసం అర్హులైన బాల, బాలికల ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా యువజన క్రీడా అధికారి సురేష్ తెలిపారు. ఈ మేరకు ఎంపిక పోటీలు ఈ నెల 15, 16 తేదీల్లో ఉంటాయని, గచ్చిబౌలిలోని హాకీ ఆకాడమీలో బాలురు 24, బాలికలు 24, అథ్లెటిక్స్ అకాడమీలో బాలురు 15, బాలికలు 15, హ్యాండ్ బాల్ అకాడమీలో బాలురు 14, ఫుట్‌బాల్ అకాడమీలో 24 బాలుర ప్రవేశాలకు ఎంపిక ఉంటుందని తెలిపారు. బాలబాలికల వయస్సు 12 నుంచి 16 ఏళ్లలోపు ఉండాలని, క్రీడాకారులు తమ వెంట క్రీడల సర్టిఫికెట్లు, ప్రస్తుత పాఠశాల నుంచి వయస్సు, విద్యార్హతల సర్టిఫికెట్లు, జనన ధ్రువీకరణ పత్రం, పది పాస్‌పోర్టు ఫొటోలు, ఆధార్‌కార్డు, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాల్గొనాలని సూచించారు. వివరాలకు కలెక్టరేట్‌లోని జిల్లా క్రీడాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఈవోపై దాడి హేయమైన చర్య

ఓదెల, జూలై 10(ఆంధ్రజ్యోతి): భద్రాచల సీతారామచంద్ర స్వామి ఆలయ ఈవోపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్యగా ఓదెల మల్లికార్జున స్వామి ఈఓ సదయ్య ఖండించారు. గురువారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద సిబ్బంది, అర్చకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు వీరభద్రయ్య, పంచాక్షరి, భవాని, నరసింహచార్యులు ఉన్నారు.

మొదలైన ఎంపీటీసీల పునర్విభజన



- ఈ నెల 8న ముసాయిదా ప్రచురణ
- 9 వరకు అభ్యంతరాల స్వీకరణ
- ఈ నెల 12న తుది జాబితా విడుదల

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

వచ్చే సెప్టెంబర్ నెలాఖరు నాటికి స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాలని కోర్టు ఆదేశించిన మేరకు ప్రభుత్వం అప్రమత్తమైంది. మండల పరిషత్ స్థానాల పునర్విభజనకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కొద్ది రోజులకు కొన్ని కొత్త మండలాలు ఏర్పడ్డాయి. ఈ ఏడాది జనవరి నెలాఖరు నాటికి మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పాలక వర్గాల పదవీకాలం ముగియగా, ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. గత నెలలో ప్రభుత్వం కార్పొరేషన్లు, కొన్ని మున్సిపాలిటీల్లో గ్రామ పంచాయతీలు, వార్డులు కలపడంతో మండలాల్లో ఎంపీటీసీ స్థానాల పునర్విభజన అనివార్యమైంది. పునర్విభజనపై అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది.

ఈ నెల 8వ తేదీన అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో ముసాయిదా జాబితాను మండల పరిషత్ అధికారులు పబ్లిష్ చేశారు. మండలంలో గల ఎంపీటీసీ స్థానాలు, వాటి పరిధిలో ఉన్న గ్రామాలు, ఓటర్ల సంఖ్య, ఎస్సీ, ఎస్టీ, ఇతరుల జనాభా వివరాలతో కూడిన జాబితాను ప్రచురించారు. వాటిపై ఈ నెల 9 వరకు అభ్యంత రాలను స్వీకరించారు. 10,11 తేదీల్లో వాటిని పరిష్కరించి ఈ నెల 12న తుది జాబితాను విడుదల చేయనున్నారు.

2019లో నిర్వహించిన ఎన్నికల నాటికి జిల్లాలో 137 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, ప్రస్తుతం రెండు స్థానాలు తగ్గే అవకాశాలున్నాయి. జిల్లాలో 14 మండలాలకు 13 రూరల్ మండలాలు ఉన్నాయి. రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలంలో 7 స్థానాలు, పాలకుర్తి మండలంలో 11 స్థానాలు, ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని ధర్మారం మండలంలో 13 స్థానాలు, పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి మండలంలో 17 స్థానాలు, కాల్వశ్రీరాంపూర్ మండలంలో 12 స్థానాలు, ఓదెల మండలంలో 12 స్థానాలు, సుల్తానాబాద్ మండలంలో 13 స్థానాలు, ఎలిగేడు మండలంలో 6 స్థానాలు, జూలపల్లి మండలంలో 9 స్థానాలు, మంథని నియోజకవర్గంలోని మంథని మండలంలో 11 స్థానాలు, ముత్తారం మండలంలో 8 స్థానాలు, కమాన్‌పూర్ మండలంలో 6 స్థానాలు, రామగిరి మండలంలో 12 స్థానాలున్నాయి.

ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాలకు తగ్గకుండా పునర్విభజన చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

పునర్విభజనతో తగ్గనున్న రెండు స్థానాలు

ఎంపీటీసీ స్థానాల పునర్విభజనతో జిల్లాలో రెండు ఎంపీటీసీ స్థానాలు తగ్గే అవకాశాలున్నాయి. జిల్లాలో కొత్తగా గర్రెపల్లి, గుంజపడుగు, రాఘవాపూర్, కొలనూర్, జనగామ మండలాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఆరు మాసాల క్రితం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్‌లు జిల్లా అధికారులతో ప్రతిపాదనలు తయారు చేయించి ప్రభుత్వానికి పంపించి ఒత్తిడి తీసుకవచ్చారు. కానీ ప్రభుత్వం కొత్త మండలాల ఏర్పాటు చేయలేదు.

దీంతో ఆయా మండలాల్లో ఎంపీటీసీ స్థానాల పునర్వి భజన చేపట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. గత ప్రభుత్వ హయాంలో జగిత్యాల జిల్లాలో వెల్గటూర్ మండలాన్ని విభజించి ఎండపల్లి మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ మండలంలో జిల్లాలోని పాలకుర్తి మండలంలోని ముంజంపల్లి, మారేడుపల్లి, ఉండేడ గ్రామాలను కొత్తగా ఏర్పాటు చేసిన ఎండపల్లి మండలంలో విలీనం చేశారు. అంతకు ముందు పాలకుర్తి మండలంలో ఈ మూడు గ్రామాలు కలిపి మంజంపల్లి ఎంపీటీసీ స్థానంగా ఉండేది. దీంతో పాలకుర్తి మండలంలో గల 11 ఎంపీటీసీ స్థానాలు 10కి తగ్గనున్నాయి. ఇటీవల రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో 50 డివిజన్లు ఉండగా, రామగిరి మండలం వెంకట్రావుపల్లి

మిగతా 8వ పేజీలో

పారిశుధ్య పనుల తనిఖీ

కమాన్‌పూర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపికుంట గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. అలాగే శ్రీకానుగంటి ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడంపై జిల్లా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదు మేరకు స్థలాన్ని పరిశీలించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, పారిశుధ్యంపై తగిన చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు మురికికాలువలు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామంలో రోడ్లపై చెత్తచెదారం లేకుండా చూడాలని, పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేసి, సెగ్రిగేషన్‌షెడ్‌లో తడి, పొడి చెత్త వేరు చేయాలని కార్య దర్శిని ఆదేశించారు. నర్సరీని సందర్శించి, మొక్కలను సరైన ప్రదేశంలో నాటాలని, వైకుంఠధామంను పరిశీలించారు. అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల పంచాయతీ అధికారి మారుతి, కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య

అంతర్గాం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం అవుతుందని జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య అన్నారు. గురువారం అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎల్లంపల్లిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి ఈ మేరకు మాట్లాడారు. పర్యావరణ సమతుల్యత కోసం తమ తమ ఇండ్లు, వ్యవసాయ క్షేత్రాల వద్ద విరివిగా మొక్కలు నాటి సంరక్షణ చేపట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మొక్కలతో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు వర్షాలు అధికంగా కురుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వేణు మాధవ్, అటవీ శాఖ అధికారులు, సతీష్‌కుమార్, దేవదాసు, మంగిలాల్, కొమురయ్య, రహ్మతుల్లా, ఇర్షద్ బేగ్ పాల్గొన్నారు.

ఖనిలో పోలీసుల విస్తృత తనిఖీలు



వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

కోల్‌సిటీ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని పట్టణంలో గురువారం సాయంత్రం వన్‌టౌన్ పోలీసులు విస్తృత తనిఖీలు జరిపారు. సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మార్కండేయకాలనీ ప్రధాన కూడలి, బస్టాండ్, గాంధీచౌక్, రమేష్‌నగర్, తిలక్‌నగర్, ఫైవింక్లయిన్‌ల వద్ద ఏకకాలంలో వాహనాలను తనిఖీ చేపట్టారు. నేరాలను నియంత్రణ, గంజాయి, మత్తు పదార్థాల రవాణా నిరోధించడానికి తనిఖీ చేపట్టినట్లు సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ భూమేష్, రమేష్, అనూష పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఆవరణలో డిస్పెన్సరీ సేవలు ప్రారంభం



సేవలను ప్రాంభిస్తున్న జడ్జి

పెద్దపల్లి టౌన్, జులై 10(ఆంధ్రజ్యోతి): కోర్టుకు హాజరయ్యే వారి కోసం అత్యవసర ఆరోగ్య సమస్యలపై డిస్పెన్సరీ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల తెలిపారు. పెద్దపల్లి పట్టణం రంగంపల్లిలో గల జిల్లా కోర్టు ఆవరణలో గురువారం డిస్పెన్సరీని జిల్లా వైద్యాధికారి డా. అన్నప్రసన్న కుమారితో కలిసి ప్రారం భించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్, ప్రభుత్వ న్యాయవాది మార కిషోర్, కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికార రఫియుద్దీన్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో లక్ష్యాలను సాధించాలి

- సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) : గౌతమ్ పొట్రు
- అధ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును సందర్శన

8



వీధి వ్యాపారుల వెండింగ్ జోన్‌లను గుర్తించండి

కోల్‌సిటీ, జూలై 10(ఆంధ్రజ్యోతి): రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో వీధి వ్యాపారులు తమ వ్యాపారాలు చేసుకోవడానికి వీలుగా వెండింగ్ జోన్‌లు గుర్తించాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ కోరారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్, మెప్మా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో నూతన గ్రామాలు విలీనమయ్యాయని, 60డివిజన్లుగా పునర్విభజన చేయడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాల్లో వెండింగ్ జోన్‌లను గుర్తించేందుకు టౌన్ ప్లానింగ్, మెప్మా, ట్రాఫిక్ పోలీసులు సంయుక్త సర్వే జరుపాలని, రెడ్, గ్రీన్, అంబర్ వెండింగ్ జోన్‌లుగా గుర్తించాలన్నారు. ఈ జోన్‌లలోనే వ్యాపారాలు జరిగేలా ట్రాఫిక్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీధి వ్యాపారుల జాబితాలో అనర్హులను గుర్తించి తొలగించడంతో పాటు అర్హులను చేర్చాలన్నారు. మైక్రో ఫైనాన్స్‌ల భారిన పడకుండా బ్యాంకుల సహకారంతో వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి రుణాలు ఇప్పించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సీహెచ్ వెంకటేష్, మెప్మా టీఎంసీ మౌనిక, సీఓలు ఊర్మిళ, ప్రియదర్శిని, శమంత, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ

- సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్

సుల్తానాబాద్, జూలై 10: (ఆంధ్రజ్యోతి): వంద రోజుల ప్రత్యేక పారిశుధ్య ప్రణాళికలో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని పలు వార్డులలో గురువారం తడి పొడి చెత్త పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. పలు వార్డులలో చేపట్టిన కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ రమేష్ మాట్లాడుతు వార్డులను స్వచ్ఛ కాలనీలు గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని, ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. తడి పొడి చెత్తలను వేర్వేరు డబ్బాలలో ఉంచి మున్సిపాలిటీ వారికి అందించాలన్నారు. వర్షాలకు రోడ్లపై నీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగరాజు, ఆర్పీ రేణుక, సిబ్బంది శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

నవోదయ - సైనిక్
టానిక్ ట్యుటోరియల్స్
కృష్ణానగర్ రోడ్ నెం.7, జగిత్యాల. సెల్: 96666 00990
ఫ్రీ స్క్రీనింగ్ టెస్ట్ తేది:13-07-2025
Fee Concession - మెరిట్ స్కాలర్‌షిప్ కలదు.
హాస్టల్ వసతి కలదు

ఐదు ధాన్యం లారీల పట్టివేత 6

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ముత్తారం మండలంలో విస్తృత పర్యటన



లక్కారంలో విద్యార్థులకు తరగతులు బోధిస్తున్న కలెక్టర్

ముత్తారం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం ముత్తారం మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విస్తృతంగా పర్యటించారు. మండలంలో మచ్చుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పల్లెదవాఖానా (సబ్‌సెంటర్), మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లక్కారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పారుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్ర, చెంచుల శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, అడవిశ్రీరాంపూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖమ్మంపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓడేడు, ఖమ్మంపల్లి బీటీరోడ్డు నిర్మాణ పనులు, ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఐకేపీ కేంద్రంలోని చిల్లి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మచ్చుపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పారుపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో నూతన అడ్మిషన్లు కలెక్టర్ చేతులమీదుగా విద్యార్థులు తీసుకున్నారు. అడవిశ్రీరాంపూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాసులను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వెంట డీఆర్‌డీఓ కాళిందిని, ముత్తారం ఎంపీడీఓ సురేష్, ఐకేపీ ఏపీఎం పద్మ, ఏఈ పంచాయతీరాజ్ జగదీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించకుంటే చర్యలు

పెద్దపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన వ్యక్తుల విషయంలో ప్రొటోకాల్ పాటించడం లేదని వచ్చిన ఫిర్యాదుల మేరకు తప్పనిసరిగా నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యక్రమాలు, స్థానిక సంస్థల్లో సీరియస్‌గా ప్రొటోకాల్ పాటించాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గత నెల 29న ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా అధికార యంత్రాంగం తన పట్ల ప్రొటోకాల్ పాటించడం లేదని, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం ఇవ్వడం లేదని, ఫ్లెక్సీల్లో తన ఫొటో పెట్టడం లేదని మే 25వ తేదీన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్యకార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు సీఎస్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఎంపీ విషయంలో జరిగిన ప్రొటోకాల్ తప్పిదాలను గుర్తించి 2013 జూలై ఒకటవ తేదీన జారీ చేసిన ప్రొటోకాల్ జీఓ నంబర్ 520 ప్రకారం మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన వ్యక్తుల విషయంలో తప్పనిసరిగా జిల్లా అధికారులు, ఎన్టీపీసీ చీఫ్ జనరల్ మేనేజర్, ఆర్ఎఫ్‌సీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్, జెన్‌కో ఆర్‌టీపీఎస్-బీ చీఫ్ ఇంజినీర్, మున్సిపల్ కమిషనర్లు ప్రొటోకాల్ పాటించాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉపాధి పనుల్లో తప్పులు జరిగితే కఠిన చర్యలు



ఎలిగేడులో ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

ఎలిగేడు, జూలై 10(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల్లో తప్పులు జరిగినట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు ఉంటాయని ఉపాధి హామీ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ, అసిస్టెంట్ సోషల్ విజిలెన్స్ అధికారి కొమురయ్య హెచ్చరించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో 16వ ఉపాధి హామీ 2024-25 పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామాల్లో నిర్వహించిన తనిఖీల్లో చిన్న తప్పులు జరిగాయని, వాటికి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. లాలపల్లిలో పలు పనులపై విచారణ చేపట్టగా రూ.7,200, ఎలిగేడులో రూ.35,417 తేలినట్లు వారు పేర్కొన్నారు. ఉపాధి పనులకు వచ్చిన కూలీలకే అవకాశం కల్పించాలని, ఒకరి పేరు మీద మరొకరు పని చేస్తూ ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. నిబంధనల మేరకు మాత్రమే పనులు చేయించాలని, ప్రతి గ్రామంలో చేసిన పనులను సూచిస్తూ బ్లాక్ బోర్డులపై వివరంగా రాయించాలన్నారు. ఎలిగేడు, లాలపల్లి ఉగాది పండగ నాడు ఉపాధి హామీ పనులు చేసినట్లు రికార్డుల్లో చూపించారని, వాటికి ఎలాంటి ఆధారాలు లేవని తెలుపగా, ఆ రోజు వారు పనులకు రావడంతో పనులు చేయించినట్లు ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది తెలిపారు. మరోసారి ఇలాంటి పొరపాట్లు చేయవద్దని మందలించారు. అలాగే గ్రామాల్లో నాటిన మొక్కలు క్షేత్రస్థాయిలో లేవని, వేతనాల చెల్లింపుల వ్యత్యాసం, ఎంబీ రికార్డుల్లో నమోదు లేదని, వాటిని గుర్తించినట్లు బృందాలు ప్రజావేదికలో వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్టీఎం సాయి జ్ఞానేందర్, ఎస్ఆర్‌పీ దేవేందర్, సీనియర్ క్వాలిటి కంట్రోల్ అధికారి మల్లికార్జున్, జూనియర్ అధికారి హరికృష్ణ, ఎంపీడీఓ భాస్కర్‌రావు, ఎంపీఎం సదానందం, జేఈ రాజ్‌కుమార్, టీఏ రంజిత్, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్‌పీ, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం నంబ్యా 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 21-07-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 4-92,గాంధీచౌక్,మంథని-505184.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MNTHNPJ2501270003	VANKAYALAPATI SUDHKAR	MNTHNPJ2501060010	SWAMY GATTU
		MNTHNPJ2412100006	THORATH PRASHANTH

వేలం తేది: 21-07-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.3-2-3,భారతీయ కాంప్లెక్స్,జెండా చౌరస్తా దగ్గర,పెద్దపల్లి-505172.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
LXMNRPJ2410030001	GUDUGULA SANDEEP	LXMNRPJ2501280007	V SHIVA KUMAR
LXMNRPJ2501270001	SRIRAMOJU SOUJANYA		

వేలం తేది: 21-07-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం. 1-2-140,మొదటి అంతస్తు,ఎల్.ఐ.సి ఆఫీస్ ప్రక్కన,సుభాష్‌రోడ్,సిర్పూర్‌కాగజ్‌నగర్-504296.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
SIKZNPJ2501280004	KULDEEP MANDAL		

వేలం తేది: 21-07-2025 వేలం చిరునామా: శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీసు, HNO.773 ,74, ,గంగా రెడ్డి రోడ్, 2వ అంతస్తు,వెంకటేశ్వర టాకీస్ ఎదురుగా మంచిర్యాల.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
BLMPYPJ2501090008	SAI KIRAN JAKKAM	BLMPYPJ2501250004	KARRAVULA SAI KUMAR
BLMPYPJ2501110007	MEKARTHI THIRUPATHI		
BLMPYPJ2501280001	GADDAM SRINIVAS	MNCRLPJ2501070002	SAIKUMAR KURRAWAR

వేలం తేది: 23-07-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.2-2-252,1వ అంతస్తు,తహసిల్ చౌరస్తా,జగిత్యాల-505327.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
JAGTIPJ2501090002	GANGADHARI BAGYA LAXMI	JAGTIPJ2502010003	RAJASHEKAR
JAGTIPJ2501170004	SIMLAR	JAGTIPJ2502010004	KASARAPU SWAPNA
JAGTIIP2501300001	GOTTAM ANUDEEP	JAGTIPJ2502010001	VOORADI LAXMI

వేలం తేది: 23-07-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.2-6-253, 1వ అంతస్తు,కొత్తబస్టాండ్ రోడ్,కోరుట్ల,కరీంనగర్ జిల్లా-505326.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
KORTLPJ2410080002	MUKKERA LAVANYA	KORTLPJ2501180001	MUKKERA LAVANYA
KORTLPJ2501170003	KANAKA SANDEEP		

వేలం తేది: 23-07-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.1-8-252, 2వ అంతస్తు,ప్రధాన రహదారి,మెట్‌పల్లి,కరీంనగర్ జిల్లా-505325.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MTPL1PJ2501130003	KADAMANCHI MARUTHI	MTPL1PJ2501160001	SHAIK YOUSUF
MTPL1PJ2501130004	KADAMANCHI MARUTHI		

వేలం తేది: 23-07-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1,ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
KNMG3PJ2501180002	DANUKA SURESH	KNMG3PJ2501250005	DODDI NARESH KUMAR
KMNGRPJ2501200006	SHIVA BHAGWAN PAREEK	KNMG3PJ2502010005	VEMUGANTI JAYA PHANINDRA
KMNG2PJ2501300007	BASHEER ABDUL		
KMNGRPJ2501210002	KRANTHIKUMAR BATHULA	KMNG2PJ2501130006	RAGHU KOKKU

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎం.అశోక్ కుమార్ ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.07.2025
స్థలం: కరీంనగర్
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

జన్మదిన శుభాకాంక్షలు



గౌ॥ శ్రీ కొండూరు రవీందర్ రావు గారు
చైర్మన్, PACS గంభీరావుపేట
చైర్మన్, KDCC BANK కరీంనగర్
చైర్మన్, NAFSCOB ముంబయి
రైతు బాంధవుడు, జన హృదయ నేత, మన జిల్లా ముద్దుబిడ్డ,
గౌ॥ శ్రీ కొండూరు రవీందర్ రావు గారికి
హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
తెలంగాణ సహకార కేంద్ర బ్యాంకుల ఉద్యోగుల అసోసియేషన్ కరీంనగర్ యూనిట్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

పాస్‌పోర్ట్ పోయింది

★ పఠాన్ హైదర్ S/o. పఠాన్ జమాల్ గ్రామం: ఉల్లంపల్లి, మం.చిగురుమామిడి, జి. కరీంనగర్. అను నా యొక్క పాస్‌పోర్ట్ తేది: 4-07-2025 రోజున ఉల్లంపల్లి నుండి చిగురుమామిడికి పోవుచున్న ప్రయాణ సమయంలో దారిలో ఎక్కడో పడిపోయినది. పాస్‌పోర్ట్ నెం. X6057161 దొరికినవారు పై అడ్రస్‌లో తెచ్చి ఇవ్వగలరు. సెల్: 94402 84269

AJK-238451

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 9703618691, 9985410640
జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 99854 11262
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

కరీంనగర్ కోర్టుకు అఘోరి శ్రీనివాస్

కరీంనగర్ లీగల్, జూలై 10 (ఆంధ్ర జ్యోతి): కరీంనగర్ రెండో జూనియర్ సివిల్‌కోర్టుకు ఎల్లారి శ్రీనివాస్(అఘోరి) గురువారం హాజరయ్యాడు. గతంలో ఓ యువతిని లైంగికంగా వేధించినట్లు వచ్చిన ఆరోపణలపై కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసువిచారణలో భాగంగా గురువారం అఘోరిని కోర్టులో హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ 14రోజులరిమాండ్ విధించగా పోలీసులు జైలుకు తరలించారు.

పోక్సో కేసులో ఒకరికి పదేళ్ల జైలు

కరీంనగర్ లీగల్, జూలై 10 (ఆంధ్ర జ్యోతి): పోక్సో కేసులో రేకుర్తికి చెందిన అక్కినపల్లి వంశీధర్‌కు పదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.6వేలజరిమానా విధిస్తూ కరీంనగర్ మొదటి అదనపుజిల్లా న్యాయమూర్తి వెంకటేశ్ గురువారం తీర్పు చెప్పారు. రేకుర్తికి చెందిన అక్కినపల్లి వంశీధర్ అనే ఆటోడ్రైవర్ ఓ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇంటికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడని, పెళ్లి చేసుకోవాలని అడుగగా బెదిరించి బస్ స్టేషన్‌లో వదిలివెళ్లాడని వంశీధర్‌పై ఆమెతల్లి వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేసింది. సీఐ విజయ్‌కుమార్ కేసు విచారణ చేసి కోర్టులో చార్జిషీట్ వేశారు.

పిచ్చికుక్కల స్వైర విహారం..


● పది మందిపై దాడి

చందుర్తి జూలై 10 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం పిచ్చికుక్కలు స్వైర విహారం చేసి పలువురిని గాయపరిచాయి. మండలకేంద్రానికి చెందిన చందుర్తి తిరుపతి, లక్ష్మి, భారతి, హిమాబిందు, మల్లయ్య, దేవేంద్ర, రమ్య, జానాభి, లక్ష్మీరాజ్యం, రామయ్యతోపాటు అసిరెడ్డిపల్లి, మూడపల్లి, రామన్నపేట, మల్యాల, తిమ్మాపూర్, ఎనగల్ గ్రామాల్లో పలువురిని గాయపరిచాయి. కుక్కకాటు గురైన బాధితులకు చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది వైద్యం అందించారు. గ్రామాల్లో పిచ్చికుక్కలను రక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను అధికారులను కోరుతున్నారు.

కోతుల దాడిలో రెండు కుక్కపిల్లలు మృతి

చిగురుమామిడి, జూలై 10 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో ఆదివారం కోతులు చేసిన దాడిలో రెండు కుక్కపిల్లలు మృతి చెందాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో కోతుల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని గ్రామస్థులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం కుక్కలకు భయపడి కోతులు ఇండ్ల వైపుకు వచ్చేవి కావనీ, కానీకోతులు మూకుమ్మడిగా ఒకబ్యాచ్‌గా ఏర్పడి మనుషులు, జంతువులపై దాడులు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు కోతులనుపట్టి అటవీ ప్రదేశాలకు తరలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నిమిషాల్లో ఖాతాలు ఖాళీ



● సామాజిక మాధ్యమాల ద్వారా ఫేక్ లింక్‌లు, సందేశాలు
● ఓపెన్ చేస్తే అంతే
● మూల్ అకౌంట్‌తో తప్పించుకుంటున్న నేరగాళ్లు
● కేసుల్లో చిక్కుకుంటున్న అమాయకులు
● అవగాహన కల్పిస్తున్నా.. మోసపోతున్న ప్రజలు



కరీంనగర్ క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): సైబర్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారా అమాయకులను లక్ష్యంగా చేసుకొని దోపిడీ చేస్తున్నారు. ఆకర్షణీయమైన లింకులు, సందేశాలు పంపి యువతులతో ఫోన్ కాల్, వీడియో కాల్స్ చేయిస్తూ బ్యాంక్ ఖాతాలు లూటీ చేస్తున్నారు. అపరిచిత వ్యక్తులని తెలిసినా కొందరు యువకులు వలపు వలలో చిక్కుకుంటున్నారు. పరిచయాలు పెంచుకొని చాటింగ్ చేస్తూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. మరికొన్ని ఘటనల్లో తక్కువ సమయంలో డబ్బులు రెట్టింపు అవుతాయని దురాశకు పోయి లక్షలు పోగొట్టుకుంటున్నారు. ఇంకొందరు ఓటీపీలను, పాస్‌వర్డ్‌లను చెబుతూ ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. జరగాల్సిన నష్టం జరిగాకగానీ తేరుకోవడం లేదు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, ట్విట్టర్ ఖాతాలు, సెల్‌ఫోన్‌లకు నకిలీ సందేశాలు, లింక్‌లు పంపిస్తూ వాటిని తెరిచిన మరుక్షణాల్లో సైబర్ నేరగాళ్లు ఖాళీ చేస్తున్నారు. బాధితుల్లో అధికశాతం చదువుకున్న యువత, ఉద్యోగులు కావడం గమనార్హం. పలు రకాల మోసాలతో సైబర్ నేరగాళ్లు వందల కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు.

● ఆకర్షణీయ ప్రకటనలతో..

సైబర్ నేరగాళ్లు ఒక ఫేక్ సందేశాన్ని పంపిస్తారు. ఆ సందేశానికి స్పందించి ఫోన్ చేయగానే తక్కువ సమయంలో రెట్టింపు డబ్బులు వస్తాయని, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ లేదా తక్కువధరకు విలువైన వస్తువులు వంటి రకరకాల ఆకర్షణీయమైన ప్రకటనల గురించి చెబుతారు. ఆ తరువాత మాటల్లోపెట్టి మొదట సైబర్ నేరగాళ్లే వెయ్యి రూపాయలు పంపించి ఆ తరువాత ఓటీపీ చెప్పమంటారు. ఓటీపీ చెప్పగానే ఆ ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు అప్పటికే తెరిచి సిద్ధంగా ఉంచుకున్న మూల్ అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఆ డబ్బులను నేరగాళ్లు మూల్ అకౌంట్ నుంచి ఇతర అకౌంట్‌లోకి లేదా ఆన్‌లైన్‌లో వస్తువుల కొనుగోలుకు ఉప యోగిస్తారు. బాధితులు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసిన సమయంలో బాధి తుడి డబ్బులు మూల్ అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ జరిగి నట్లు గుర్తించి ఆ మేరకు మూల్ అకౌంట్ ఎవరి పేరిట ఉందో ఆ వ్యక్తిపై కేసును నమోదు చేస్తారు.

● మూల్ అకౌంట్ అంటే..

సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేస్తున్నా రికవరీ శాతం తక్కువ ఉంటుంది. దీనికి ప్రధానకారణం మూల్ అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయడమే. మూల్ అకౌంట్ అంటే సైబర్ నేరగాళ్లు గ్రామీణ ప్రాంతాల్లోని పేదవర్గాలకు చెందిన అమాయక యువకులను చేరదీసి వారిచేత బ్యాంక్ ఖాతా తెరిపిస్తారు. ఆ ఖాతాకు సంబంధించిన పాస్‌బుక్, ఏటీఎం కార్డు, పిన్‌నంబరు సహా కిట్‌ను సైబర్ నేరగాళ్లే తీసు కుంటారు. ఇందుకు బదులుగా మొదట 10 వేల రూపాయలు చెల్లిస్తారు.

ఆ తరువాత వారి ఖాతాల్లోకి డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయినందుకు లక్ష రూపాయలకు రెండు వేలు, లేదా ఒక్కో లావాదేవికి రెండు వేల చొప్పున ముట్టజెబుతారు. దీనికి ఆశపడి వందలాది మంది అమాయకులు అకౌంట్‌లు తీసి సైబర్ కేసుల్లో ఇరుక్కుంటున్నారు. అసలు సైబర్ నేరగాళ్లు మొదట ఎక్కడ కనిపించరు. మూల్ అకౌంట్ నుంచి ఎక్కడికి డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయ్యాయనేది విచారిస్తే అప్పుడు వెల్లడవుతుంది. అప్పటికే డబ్బులు ఖర్చు పెడుతుండడంతో ఆ ఖాతాను ఫ్రీజ్ చేసినా లాభం లేకుండా పోతోంది.

కరీంనగర్ జిల్లాలో మూడేళ్లలో సైబర్ మోసాలు

సైబర్ నేరాల నియంత్రణకు పోలీసులు ఓ వైపున అవగాహన కల్పిస్తున్నా మరో వైపున యువత సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి ఆర్థికంగా నష్టపోతున్నారు. చివరకు న్యాయం కావాలంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడేళ్లలో జరిగిన సైబర్ నేరాలు...

● 2022లో 1,336 సైబర్ కేసులు నమోదవగా 4.46 కోట్ల రూపాయలు నష్టపోయారు.

● 2023లో సైబర్ మోసాలపై 1,654 ఫిర్యాదులు అందగా వాటిలో బాధితులు 11.48 కోట్ల రూపాయలు నష్టపోయారు. ఇందులో కోటి 70 లక్షలు దేశవ్యాప్తంగా బ్యాంక్‌లలో సీజ్ చేశారు. వచ్చిన ఫిర్యాదులపై 258 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి 32 మంది నిందితులను అరెస్టు చేశారు.

● 2024లో జిల్లా వ్యాప్తంగా 2,282 సైబర్ మోసాలపై ఫిర్యాదులు అందగా, ఇందులో రూ.9.87 కోట్లు దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంక్‌లలో సీజ్ చేశారు. వచ్చిన ఫిర్యాదులపై 270 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.



దొంగతనం కేసులో ఇద్దరి అరెస్టు

కరీంనగర్ క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మహిళమెడలో గొలుసు దొంగిలించిన కేసులో హౌసింగ్‌బోర్డుకాలనీకి చెందిన చింతకింది సదాశివ, టేకుమల్లనాగరాజును గురువారం అరెస్టు చేసినట్లు త్రీటౌన్ సీఐ జాన్‌రెడ్డి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం.. జల్సాలు, ఆన్‌లైన్ గేమ్‌లతో సదాశివ, నాగరాజు అప్పులపాలయ్యారు. అప్పులు తీరాలంటే ఏదో ఒకటిచేయాలని పథకం రచించారు. కరీంనగర్ మారుతీనగర్‌లో ఒంటరిగా నివాసం ఉంటున్న స్వరూప కదలికలను గమనించారు. బుధవారం వేకువజామున 3:30 గంటల ప్రాంతంలో స్వరూప బంధువైన మరో మహిళ కూరగాయలు విక్రయించేందుకు ఇంటినుంచి బయటకు వెళ్తూ బయట నుంచి గడియపెట్టింది. గమనించిన నిందితులు స్వరూప ఇంట్లోకిచొరబడి నిద్రిస్తున్న ఆమె ముఖానికి దిండు అదిమిపట్టి మెడలోని బంగారు గొలుసును తెంపుకొని పారిపోయారు.

సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులు సంఘటన స్థలంలో గుర్తిం చిన వస్తువుతో నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 42.5గ్రాముల బంగారు గొలుసు, ద్విచ క్రవాహనం, సెల్‌ఫోన్‌ల స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

సవరణ

'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ఈనెల 10న 'ఆరు నెలలకు రెట్టింపు డబ్బుల పేరిట మోసం' శీర్షికన ప్రచురితమైన వార్తలో తప్పు దొర్లింది. జనాల వద్ద డబ్బులు వసూలు చేసి మోసంచేసిన కేసులో కరీంనగర్ సైబర్‌క్రైం పోలీసులు ఖమ్మం జిల్లాకేంద్రానికి చెందిన రాజేంద్ర మూర్తిని అరెస్టు చేశారు. రాజేంద్రమూర్తి పేరుకు బదులు పొరపాటుగా రాంచంద్రమూర్తి అని ప్రచురిత మైంది. పేరు తప్పుగా వచ్చినందుకు చింతిస్తున్నాం. ఈ కేసుతో రాంచంద్రమూర్తికి ఎటువంటి సంబంధం లేదు. గమనించగలరు.

\- ఎడిటర్

మత మార్పిడికి యత్నించిన ఇద్దరిపై కేసు

జగిత్యాల క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మత మార్పిడికి యత్నించిన ఇద్దరు వ్యక్తులపై జగిత్యాల పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి ప్రాంతానికి చెందిన పల్లపు శివ, జ్యోతి అనే ఇద్దరు వ్యక్తులు జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంకు చెందిన శివసాయి అనే యువకుడిని కలిసి చర్చి ఫాదర్‌లుగా పరిచయం చేసుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ఇంటిలో మత మార్పిడి కావాలని బలవంతం చేశారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

రూ.7450 పలికిన పత్తి ధర

జమ్మికుంట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయమార్కెట్లో కింటాల్ పత్తిధర రూ.7450 పలికింది. గురువారం మార్కెట్‌యార్డుకు ముగ్గురు రైతులు 50కింటాళ్ల పత్తివిక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్‌ట్రేడర్స్ బహిరంగ వేలంపాట ద్వార గరిష్ఠ ధర రూ.7450, కనిష్ఠ ధర రూ.7100చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

● మృత్యువులోనూ వీడని స్నేహబంధం


భానుప్రసాద్ (ఫైల్), నరేష్ (ఫైల్)

తిమ్మాపూర్ (మానకొండూర్), జూలై 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామశివారులో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకికి చెందిన కోడూరి రేణుక-మొగిలి దంపతుల కుమారుడు భానుప్రసాద్(19), కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని చీమలకుంట గ్రామానికి బామండ్ల కొమురయ్య కుమారుడు బామండ్ల నరేష్(17) ఇద్దరు ప్రాణస్నేహితులు. వీరు ఇద్దరు కలిసి బుధవారం రాత్రి 9గంటలకు మోటారు బైక్‌పై కరీంనగర్‌కు వెళ్లారు. పని ముగించుకొని గురువారం తెల్లవారుజామున తమ స్వగ్రామాలకు బయలుదేరారు. ఈ క్రమంలో రేణికుంట గ్రామంలోని సాయిబాబా గుడి సమీపంలో వెనకాల వస్తున్న గుర్తుతెలియని వాహనం వీరి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ తరలించారు. భానుప్రసాద్ తల్లి రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

కోతుల దాడిలో గాయపడిన వ్యక్తి మృతి


సుదర్శన్(ఫైల్)

హుజూరాబాద్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కోతులదాడిలో గాయపడిన ఓవ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన గురువారం హుజూరాబాద్‌లో చోటుచేసుకుంది. పట్టణంలోని ప్రతాపవాడకు చెందిన బుర్ర సుదర్శన్(65) తహసీల్దార్‌కార్యాలయంలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నెల రోజుల క్రితం ఇంటి వద్ద సుదర్శన్‌పై కోతులు దాడి చేయగా తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా, కాలుకు ఇన్‌ఫెక్షన్ సోకింది. దీంతో చికిత్సపొందుతూ గురువారం మృతిచెందాడు. సుదర్శన్ మృతదేహానికి తహసీల్దార్ కనకయ్య, డీటీసందీప్, ఆర్ఐ రంజిత్‌తోపాటు సిబ్బంది పూలమాలలువేసి ప్రగాఢసానుభూతిని వ్యక్తంచేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి కోతులబెడద లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

యువకుడి ఆత్మహత్య


శ్రీకాంత్(ఫైల్)

గంభీరావుపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాలలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపినవివరాల ప్రకారం.. నర్మాలకు చెందిన లోకం శ్రీకాంత్(25) అనే యువకుడు డిగ్రీ పూర్తిచేసి, టెక్నికల్‌కోర్సులు కూడా నేర్చుకున్నాడు. ఏడాదినుంచి హైదరాబాద్‌లో ఉంటూ ఉద్యోగప్రయత్నాలు చేస్తున్న శ్రీకాంత్ గ్రూప్-4తో పాటు వివిధ పరీక్షలు రాశాడు. అయినా శ్రీకాంత్‌చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. బుధవారం సాయంత్రం నర్మాలకు వచ్చిన శ్రీకాంత్ గురువారం ఉదయాన్నే తమ పొలం వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉద్యోగం రావడం లేదనే బెంగతో శ్రీకాంత్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతుడితల్లి మణెమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రమాకాంత్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో అక్రమ నిర్మాణాల తొలగింపు

కరీంనగర్ టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): నగరంలో అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు నగరపాలకసంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగం ప్రత్యేకచర్యలు చేపట్టింది. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాల మేరకు నగరపాలకసంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్, డీటీఎఫ్ బృందం గురువారం అక్రమ నిర్మాణాలను తొలగించింది. నగరంలోని బ్యాంక్‌కాలనీలో రోడ్డును ఆక్రమించి నిర్మించిన టిన్‌షెడ్డును, ఆరెపల్లిలో రోడ్డును ఆక్రమించి కట్టిన కంపౌండ్‌వాల్, షెడ్డును తొలగించారు.

ఇసుక క్వారీలో ఉపాధి కోసం రిలే నిరాహార దీక్షలు



హిమ్మత్‌నగర్‌లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామస్థులు

వీణవంక, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో కొండపాక మానేరు వాగు ఇసుక క్వారీలో లారీలపై పరదలు కప్పే ఉపాధి కల్పించాలని కోరుతూ గ్రామస్థులు గురువారం రిలే నిరహార దీక్షలు చేపట్టారు. కొండపాక గ్రామరెవెన్యూ పరిధిలోనే తమ గ్రామం ఉందని తమ గ్రామం నుంచే రోజు వందలాది లారీలు వెళ్తున్నాయని తమ గ్రామంలోని నిరుపేదలకు ఉపాధి కల్పించాలని కోరారు. మూడు నెలలుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇసుక క్వారీలతో తమ గ్రామానికే ఎక్కువ నష్టం జరుగుతోందని అన్నారు. తమ గ్రామస్థులకు ఉపాధి కల్పించేలా చూడాలని అన్నారు. రిలే నిరాహార దీక్షలతో స్పందించకుంటే ఆమరణ నిరహదీక్షలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు గెల్లు మల్లయ్య, నల్ల తిరుపతి రెడ్డి, నల్ల కొండాల్‌రెడ్డి, గెల్లు రమేష్, తిరుపతిరెడ్డి, రాజు, తదితరులున్నారు.

మట్టి అక్రమ తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

● అయిదు ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్ పట్టివేత


పట్టుబడిన ట్రాక్టర్‌తో టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ముస్తాబాద్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వి తరలిస్తున్న వాహనాలపై కేసు నమోదు చేసి రాణాకు తరలించినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నటేశ్ గురువారం తెలిపారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిప్పలపెల్లి గ్రామశివారులో మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్పీ ఆదేశాలతో దాడులు చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న అయిదు ట్రాక్టర్లు, ఒక ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకొని ముస్తాబాద్ పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపట్టినా, రావాణా చేసినా కేసులు తప్పవని హెచ్చరించారు. రావాణా చేయాలంటే సంబంధించిన శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీలు దామోదర్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఐదు ధాన్యం లారీల పట్టివేత


● రైస్‌మిల్లుల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు


అధికారులు పట్టుకున్న ధాన్యం లారీ

సుల్తానాబాద్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లాలో ఐదు ధాన్యం లారీలను సివిల్ సప్లయిస్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు గురు వారం రాత్రి పట్టుకున్నారు. సుల్తానాబాద్‌లోని రెండు రైస్‌మిల్లుల నుంచి లోడింగ్ అయి బయటకు వచ్చిన ధాన్యం లారీలను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఐదులారీలు లోడింగ్ అయిన మిల్లుల వద్ద అధికారులు తనిఖీ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ మిల్లులకు అప్పగించిన ధాన్యం ఎంత, ఇప్పటివరకు సీఎంఆర్ కింద ప్రభుత్వానికి అప్పగించింది ఎంత, ప్రస్తుతం మిల్లులో ఏ మేరకు నిల్వలు ఉన్నాయో రికార్డులు నమోదు చేస్తున్నారు. పూర్తివివరాలు శుక్ర వారం ఉదయం వరకు తెలుస్తాయని అధికారులు తెలిపారు. పట్టుకున్న ఐదు లారీలను స్టేషన్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్డీ ఆధ్వర్యంలో కమిషనర్ చౌహాన్ ఆదేశాలతో ఎస్పీ శశిధర్ రాజు పర్యవేక్షణలో జరిగినట్లు అధికారులు తెలిపారు.

వడ్డీవ్యాపారులు, ఫైనాన్స్‌లపై పోలీసుల కొరడా

● జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు..
● 10మందిపై కేసులు
● రూ.60లక్షల విలువైన డాక్యుమెంట్స్, వాహనాలు సీజ్


సిరిసిల్లలో వడ్డీ వ్యాపారుల ఇంట్లో సోదాలు చేస్తున్న టౌన్ సీఐ కృష్ణ

సిరిసిల్ల క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వడ్డీ వ్యాపారులు, ఫైనాన్స్‌లపై పోలీసులు కొరడా ఝుళిపించారు. ఎస్పీ మహేశ్ బి. గీతే ఆదేశాల మేరకు జిల్లాలోని 13 పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న వడ్డీ వ్యాపారుల ఇళ్లు, కార్యాలయాల్లో పోలీసు బృందాలు దాడులు చేశాయి. ఈ సందర్భంగా ఎస్పీ మహేశ్ బి. గీతే మాట్లాడుతూ జిలా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై 20 బృందాలు ఏకకాలంలో ఆకస్మిక దాడులు నిర్వహించాయన్నారు. అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్న సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన నల్ల ప్రదీప్, నెహ్రూనగర్‌కు చెందిన దూస శ్రీనివాస్, దుబాల మొండయ్య, ఉషాకోయిల మనోహర్, శివనగర్‌కు చెందిన ఎనగందుల శ్రీహరి, ఎల్లారెడ్డిపేటకు చెందిన వొడ్నాల ఆంజనేయులు, బోయిన్‌పల్లికి చెందిన మెడిశెట్టి పురుషోత్తం, ఇల్లంతకుంట మండలంలోని తాళ్లల్లపల్లికి చెందిన గొర్ల రాములు, గంభీరావుపేటకు చెందిన దండవేని అశోక్, మల్లారెడ్డిపేటకు చెందిన బొందుగుల జగదీశ్వర్‌పై కేసు నమోదు చేశామన్నారు. వీరి వద్ద 60 లక్షల రూపాయల విలువైన డాక్యుమెంట్లు, తాకట్టు పెట్టుకున్న నాలుగు ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు. అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుంచి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై నిఘా పెంచామన్నారు. ఆర్‌బీఐ నిబంధనలను, మనీ లెండింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చట్టబద్ధంగా ఎవరైనా లైసెన్స్‌తో అప్పులు ఇవ్వవచ్చన్నారు. అధిక వడ్డీ రేట్లతో సామాన్యులపై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

ఊపిరి తీసిన మోసం

● యువకుడి మృతి


రాజ్‌కుమార్(ఫైల్)

వేములవాడ రూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : జీవితంలో స్థిరపడాలన్న కోరిక, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలనే ఆ యువకుడి ఆశయం మోసానికి బలైంది. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం నూకలమర్రి గ్రామానికి చెందిన పెద్దవేని మల్లయ్య, నర్సమ్మల కుమారుడు రాజ్‌కుమార్(22) ఉపాధి నిమిత్తం కామారెడ్డి, ముంబాయి ఏజెంట్ల ద్వారా గత నెల సౌదీవెళ్లాడు. డ్రైవర్ పనికి వీసా వచ్చిందని ఏజెంట్లు తెలిపారని, తీరా సౌదీకి వెళ్లాక లేబర్ పని చేయించారని, దీంతో తాను మోసపోయానని కుటుంబ సభ్యులకు రాజ్‌కుమార్ తెలిపాడు. పనిచేసే చోట సదరు సిబ్బంది తీవ్రంగా కొట్టడంతో భయాందోళనకు గురై మంగళవారం రాజ్‌కుమార్ హైదరాబాద్‌కు చేరుకున్నాడు. గాయాలతో ఓ ఆసుపత్రిలో చేరిన రాజ్ కుమార్ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు.

దివ్యాంగుల ఉపాధి పునరావాస పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ అర్బన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల ఆర్థికస్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల ఉపాధి పునరావాస పథకం ప్రవేశపెట్టిందని జిల్లా సంక్షేమఅధికారి ఎం.సరస్వతి ఒకప్రకటనలో తెలిపారు. బ్యాంకు లింకేజీ లేకుండా వందశాతం సబ్సిడీతో 50వేలు, బ్యాంకులింకేజీతో 80, 70, 60శాతం సబ్సిడీలతో లక్ష, రెండు లక్షలు, మూడు లక్షల రూపాయల వరకు 21యూనిట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కనీసం 40 శాతం దివ్యాంగత్వం ఉండి, 21-55 సంవత్సరాల్లోపు వయస్సు, గ్రామీణ ప్రాంతాల వారికి లక్షా 50 వేలలోపు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షలలోపు ఆదాయ పరిమితి ఉన్నవారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు గత 5సంవత్సరాల్లో ఏదైనా ప్రభుత్వ సంస్థ నుంచి సబ్సిడీ పొంది ఉండకూడదని పేర్కొన్నారు. అర్హులు ఈనెల 14 నుంచి 31లోగా tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తదుపరి జిల్లాస్థాయి సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేస్తారని పేర్కొన్నారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

సుభాష్‌నగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ సూచించారు. గురువారం ఆశా ఫెసిలిటేటర్స్, మహిళా సూపర్‌వైజరతో నిర్వహించిన సమీక్షాసమావేశంలో మాట్లాడారు. సిజేరియన్ డెలివరీతో ఉత్పన్నమయ్యే అనారోగ్య సమస్యలను వివరించాలని సూచించారు.

అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ల్యాబ్ టెక్నీషయన్లు, హెల్త్‌అసిస్టెంట్లతో సమీక్ష నిర్వ హించారు. పీవో డీటీటీ డాక్టర్‌ఉమాశ్రీ, ఎంసీ హెచ్‌పీవో డాక్టర్ సనజవేరియా, డీసీహెచ్ఎస్‌వో విమల పాల్గొన్నారు.

పులిపిరికి అరుదైన చికిత్స

» ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు



పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం

కరీంనగర్ జిల్లా, జులై 10: పులిపిర్లకు వడియార మల్లికార్జున (విశిష్ట పురస్కారం మరియు జాతీయస్థాయిలో "వైద్యశ్రీ" అవార్డు గ్రహీత) అరుదైన చికిత్స నందిస్తున్నారు. ఆకు పసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు. కరీంనగర్ జిల్లా, గీతా భవన్ సర్కిల్, వెంకటేశ్వర థియేటర్ ప్రక్కన, హోటల్ శ్రీనివాస, కరీంనగర్ నందు ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో మూడు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పలువురికి పులిపిర్లు తొలగించారు. సాధారణంగా మనిషిలో 7 రకాలుగా ఈ పులిపిర్లు కనిపిస్తాయన్నారు. ఏ రకమైన పులిపిరినైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం అదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. శుక్ర, శనివారం రెండు రోజుల్లో మాత్రమే వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9849628485 నెంబర్లులోని సంప్రదించాలన్నారు.

కేసులున్న వ్యక్తి సీఎంగా ఉండడం దురదృష్టకరం

- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారు
- బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



మల్లాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్


మల్లాపూర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి, 89 కేసులున్న రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం దురదృష్టకరమని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. గురువారం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో బహిరంగ చర్చకు వస్తామని చెప్పి సీఎం తప్పించుకొని విమానాలు ఎక్కి ఢిల్లీకి పారిపోతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కు లేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రొటెక్షన్ ఫోర్స్‌గా బీజేపీ నాయకులు పని చేస్తున్నారని ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా ఇవ్వడంలో విఫలమయ్యాయన్నారు. ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుంటే కాంగ్రెస్, బీజేపీలను గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థులు పాముకాటుకు గురైతే మంత్రులు వెళ్లి బాధితులను ఆదుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. కేటీఆర్ విసిరిన సవాల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి తోక ముడిచారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, జాన్సన్ నాయక్, లోక బాపురెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై ఫిర్యాదు

జగిత్యాల క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్‌పై గురువారం బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన యువతి ఎస్పీ అశోక్ కుమార్‌కు ఫిర్యాదు చేసింది. ప్రసాద్ తనను వివాహం చేసుకొని మరో యువతిని మోసం చేస్తున్నాడంటూ ఎస్పీకి బాధిత యువతి ఫిర్యాదు చేసింది. కానిస్టేబుల్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని యువతి కోరింది.

లక్ష్మీనృసింహస్వామి భక్తుల నిలువు దోపిడి

- నాంపల్లి గుట్టపై కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- అసహనం వ్యక్తం చేస్తున్న భక్తులు
- పట్టించుకోని అధికారులు



వేములవాడ కల్చరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన నాంపల్లి లక్ష్మీనృసింహ స్వామి భక్తులు కాంట్రాక్టర్ల చేతిలో నిలువుదోపిడీకి గురవుతున్నారు. రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు వచ్చి రాజన్నను దర్శించుకుని నాంపల్లి గుట్టపైన స్వయంభుగా వెలిసిన లక్ష్మీనృసింహ స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో నాంపల్లి గుట్టపైన నిత్యం భక్తుల రద్దీ కనిపి స్తుంది. అయితే గుట్టపైకి వచ్చే భక్తులను కాంట్రాక్టర్లు నిలువునా దోచుకుంటున్నారు. అయినా సంబంధిత అధికారులుపట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

ఒక్కో దీపం రూ. 100 చెల్లించాల్సిందే..

నాంపల్లి లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులు ముందుగా కొండపైన కొలువుదీరిన స్వామి వారిని దర్శించుకుని టెంకాయ కొడుతారు. టెంకాయకు భక్తుల వద్ద రూ. 50 నుంచి 60 వరకు వసూలు చేస్తున్నారు. టెంకాయతో పాటు కుంకుమ, పసుపు, గాజులు వేసి రూ.100 వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా కొండ మధ్య భాగంలో ఏర్పాటు చేసిన కాళీయమర్దనంలోని ఉగ్రనృసింహస్వామి వారిని దర్శించుకుంటారు. కాళీయమర్దనంలోకి వెళ్లేందుకు ఆలయం తరపున ఒక్కొక్కరికి రూ.5 టికెట్‌ను తీసుకుని వెళ్లాల్సి ఉంటుంది. ఇలా వచ్చిన డబ్బులను ఆలయ ఖాజానాకు సంబంధిత ఉద్యోగి జమ చేస్తారు. అయితే కాళీయ మర్దనంలోకి వెళ్లిన భక్తులకు కాంట్రాక్టర్ల తీరుతో చేదు అనుభవం ఎదురవుతోంది.

ఉగ్రనృసింహస్వామి వద్ద ఏర్పాటు చేసిన ఒక ప్లేట్‌లో నాగఫణి విగ్రహాన్ని పెట్టి పాలతో అభిషేకం చేయాలని భక్తులకు సూచిస్తున్నారు. అలా పాలు పోసేందుకు (చిన్నపాటి గ్లాస్‌కు, నూనేతో ఉన్న చిన్న గురిగికి) రూ. 50 వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా కాళీయమర్దనంలో కొత్తగా దీపాలు వెలిగించే ప్రక్రియను సృష్టించారు. దానికి కాంట్రాక్టు దక్కించుకున్న వ్యక్తులు తమ ఇష్టానుసారంగా ఒక్కో దీపానికి రూ. 100 వసూలు చేస్తున్నారు. చిన్న దీపానికి రూ. 50 వసూలు చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన భక్తులతో వాగ్వాదానికి దిగుతూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అలాగే కాళీ యమర్దనం ముందు భాగంలో ఫొటోలు తీసుకునేందుకు ఓ వ్యక్తి కాంట్రాక్టు దక్కించుకున్నాడు. ఫోటో సైజులను బట్టి నిర్ణయించిన ధరలకన్నా ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.



ఈ ఒక్క దీపానికి వంద రూపాయలు

కనిపించని ధరల సూచిక బోర్డులు..

నాంపల్లి లక్ష్మీనృసింహస్వామి గుట్టపైన కొబ్బరి కాయలు, నూనే, పాలు, దీపాలు, ఫోటోలు తీసే వ్యక్తులు టెండర్‌లను దక్కించుకున్నారు. కాంట్రాక్టర్‌లు క్వాలిటీ, పరిమాణం, ధరతో కూడిన సూచిక బోర్డులను ఆలయాధికారులు భక్తులకు తెలిసేలా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. గుట్టపైన ఎక్కడా సూచిక బోర్డులు కనిపించకపోవడంతో కాంట్రాక్టర్లు ఎంత ధర నిర్ణయిస్తే అంతకు భక్తులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఈనెల 25వ తేది నుంచి శ్రావణ మాసం ప్రారంభమవుతుంది. నాంపల్లి లక్ష్మీనృసింహస్వామి గుట్టపైకి నిత్యం రెండు వేల మంది వరకు భక్తులు దర్శనానికి వస్తుంటారు. టెండర్ల ద్వారా ఆలయంలో నిర్ణయించిన ధరల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

అధిక ధరలు వసూలు చేయడం సరికాదు..

గడప కిషోర్, విశ్వహిందూ పరిషత్, వేములవాడ



నాంపల్లి గుట్టపైన భక్తుల వద్ద అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. గతంలో ఉన్న ఈవోకు ఫిర్యాదు చేశాం. గుట్టపై కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదు. సంబంధిత అధికారులు గుట్టపైన, కింద, మధ్యలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

సివిల్స్ ఉచిత శిక్షణకు రేపు స్క్రీనింగ్ టెస్ట్

గణేశ్‌నగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): సివిల్స్ ఉచితశిక్షణ కోసం ఉమ్మడి కరీంనగర్‌జిల్లా (జగిత్యాల, పెద్దపల్లి), మంచిర్యాల జిల్లాకుచెందిన అభ్యర్థులకు శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2వరకు ఆన్‌లైన్ స్క్రీనింగ్‌టెస్ట్ నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ఇంజనీరింగ్ కళాశాలల్లో హాజరుకావాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందు చేరుకోవాలని, వివరాలకు 0878-2268686 నంబరులోగానీ బీసీ స్టడీసర్కిల్, కరీంనగర్ కార్యాలయం పని వేళలలోగానీ సంప్రదించాలని సూచించారు. హాల్‌టికెట్లువెబ్‌సైట్ http://tgbcstudycircles.cgg.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలి పారు.

రేపటి నుంచి ఆల్ ఇండియా జూనియర్స్ ఓపెన్ చెస్ టోర్నీ

కరీంనగర్ స్పోర్ట్స్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీఆధ్వర్యంలో 3వఆల్ ఇండియా చెస్‌టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు అకాడమీ డైరెక్టర్, కోచ్ కంకటి అనూప్‌కుమార్ తెలిపారు. గురువారం పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అకాడమీ ఆధ్వర్యంలో గతంలో జిల్లాకేంద్రంలో రెండుసార్లు ఆల్‌ఇండియాస్థాయిలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. అదేస్ఫూర్తితో ఈ నెల12,13తేదీల్లో కరీంనగర్‌లోని వి కన్వెన్షన్‌లో పోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్, అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనుకయ్య, కో-ఆర్డినేటర్లు సృజన్ కుమార్, సతీష్‌బాబు, పెటా ప్రధాన కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్, జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బత్తిని శ్రీధర్‌గౌడ్, దారం శ్రీనివాస్ రెడ్డి, శివకృష్ణ, మహిపాల్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలపై మెడికల్ కౌన్సిల్ దాడులను ఆపాలి

సుభాష్‌నగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మెడికల్‌కౌన్సిల్ మెంబర్లు ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలపై నిర్వహిస్తున్న దాడులను ఆపాలని ఆ సంఘం బాధ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నగరంలోని ఓఫంక్షన్ హాలులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రాత్రి, పగలు ప్రాథమిక చికిత్స అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను దొంగలు, నకిలీ వైద్యులుగా చిత్రీకరిస్తూ కేసులు నమోదు చేస్తామనడం బాధాకరమన్నారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దొంతుల మనోహర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, రాజేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీచ్ కబడ్డీ ఇండియన్ శిబిరానికి సాయిప్రియ



సాయిప్రియను సన్మానిస్తున్న జిల్లా కబడ్డీ సంఘ సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): బీచ్ కబడ్డీ మహిళల ఇండియన్ శిబిరానికి జిల్లాకు చెందిన క్రీడాకారిణి గోలి సాయిప్రియ ఎంపికైంది. కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆగస్టు మొదటివారంలో పోటీలు ప్రారంభంకానున్నట్లు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీరేశం, మహేందర్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జూన్‌లో జరిగిన సీనియర్ మహిళల బీచ్ కబడ్డీ జాతీయ స్థాయి పోటీల్లో సాయిప్రియ ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు. గురు వారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లాకబడ్డీ సంఘం ఆధ్వర్యంలో సాయిప్రియను సన్మానించారు. జిల్లాకబడ్డీ అసోసియేషన్ చీఫ్‌ప్యాట్రన్ డాక్టర్ ప్రసాద్‌రావు, అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ అమిత్‌కుమార్, మల్లేష్‌గౌడ్, వైస్‌ప్రెసిడెంట్ అనూకర్‌రావు, డీవైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి శేఖర్‌రావుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

కరీంనగర్ టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ముప్పై ఏళ్లుగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న విద్యావేత్త, ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, ప్రజ్ఞావికాస్ రాష్ట్ర అధ్యక్షుడు, వాల్మీకి, నందిని విద్యాలయాల అధినేత యాదగిరిశేఖర్‌రావు గౌరవడాక్టరేట్ అందుకు న్నారు. ఆయన సేవలకు గుర్తించిన హోప్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు బుధవారం రాత్రి డాక్టరేట్ ప్రదానం చేశారు. విద్యాసంస్థల బలోపేతం, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధితోపాటు అనేక సామాజిక కార్యక్రమాలకు సముచిత గుర్తింపు లభించిందని నగరానికి చెందిన పలు విద్యాసంస్థల అధినేతలు, కరస్పాండెంట్‌లు, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా శేఖర్‌రావును సన్మానించారు.



గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న యాదగిరి శేఖర్‌రావు

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

రామడుగు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూల్ టీచర్లకు జీరో వన్ జీరోపద్దు కింద ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వడడంతోపాటు వారి సమస్యలు పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షుడు వి రాజిరెడ్డి అన్నారు. గురు వారం రామడుగు మోడల్ స్కూల్‌తోపాటు వివిధ పాఠశాలల్లో డీటీహెచ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇహెచ్ఎస్ పథకం అమలుచేయాలని, మరణించిన ఉపాధ్యా యుల డిపెండెంట్లకు కంపాషినేట్ అపాయింట్ మెంట్ ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని, విద్యార్థులసంఖ్య అధికంగా ఉన్న సందర్భంలో సెక్షన్‌గా పరిగ ణించి అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్ సభ్యులు సముద్రాల అంజయ్య, రామడుగు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఇప్ప నరసిం హారెడ్డి, ఎండీ సర్వర్, జిల్లాకౌన్సిల్ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

శ్రీరాములపల్లిలో స్వచ్ఛతపై సర్వే

రామడుగు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీరాములపల్లిలో కేంద్రప్రభుత్వ బృందం ఆధ్వర్యంలో అకాడమీ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అనే సంస్థ గురువారం స్వచ్ఛతపై సర్వే నిర్వహించింది. సూపర్‌వైజర్ రజిత పర్యవేక్షణలో చెత్తసేకరణ తీరు, పారిశుధ్య సిబ్బంది చెత్త తరలింపు, ప్రభుత్వసంస్థల పనితీరును, వ్యర్థాల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్‌లో ఎరు వుల తయారీ, ప్లాస్టిక్ వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణం, శుద్ధమైన తాగునీటి సరఫరా, తదితర అంశాలపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ రాజేశ్వరి, మండల పంచాయతీ అధికారి శ్రవణ్‌కుమార్, ఎస్‌బీఎం జిల్లా కో-ఆర్డినేటర్ వేణు, పంచాయతీ కార్యదర్శులు భవాని, శ్రీనివాస్,ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఆశా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీరాములపల్లిలో స్వచ్ఛతపై సర్వే చేస్తున్న బృందం

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

కరీంనగర్ క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఒంటరిగా నివసించే వారు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం సూచించారు. ఇటీవల కరీంనగర్ త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒంటరిగా నిద్రిస్తున్న మహిళమెడలో నుంచి దొంగలు పుస్తెల తాడు ఎత్తుకెళ్లిన ఘటన సందర్భంగా మాట్లాడారు. నిద్రించే ముందు తలుపు గడియలు సరిగ్గావేసుకున్నారో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ఊరెళ్లేవారు ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని, బీరువాతాళాలను వెంటతీసుకెళ్లాలని సూచించారు. ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్‌మెంట్లలో సీసీకెమెరాలు, వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇళ్లకు తాళం వేసి వెళ్లే ముందు చుట్టుపక్కల వారికి, స్థానిక పోలీసుఠాణాకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

17 మంది హెడ్‌కానిస్టేబుళ్ల బదిలీ

కరీంనగర్ క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పోలీస్‌కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 17మంది హెడ్‌కానిస్టేబుళ్లకు గురువారం బదిలీలు జరిగాయి. ఈమేరకు పోలీస్ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. వీరందరికి అటాచ్‌మెంట్ బదిలీ చేశారు.

యువకుడి ఆత్మహత్య

కోరుట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలోని ఆనంద్‌గిరి నగర్‌కు చెందిన తోకల శివ(20)అనే యువకుడు గురువారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు, స్థానికులు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో శివ ఉరివేసుకొని ఉండగా ఇంటికి వచ్చిన తల్లి చూసింది. చుట్టుపక్కల వారుగమనించి పోలీసులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం శివను ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని తెలిపారు. పోలీసులు సూచనల మేరకు మృతదేహాన్ని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా కుటుంబ సభ్యులురాత్రి వరకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా తీవ్ర తలనొప్పితో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్నాడని కొందరు బంధువులు అనుకోగా, ఆన్‌లైన్‌గేమ్స్‌లో నష్టపోయినట్లు పలువురు చర్చించుకున్నారు.

వాతావరణ సమతుల్యతను కాపాడుకోవాలి

కరీంనగర్ క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వాతావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని కరీంనగర్ జిల్లాఅటవీశాఖ అధికారి సీహెచ్ బాలామణి పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా గురువారం కరీంనగర్ అటవీశాఖ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ మొక్కల పెంపకంతో వాతావరణ కాలుష్యం తగ్గుతుందని, భావి తరాలకు వృక్షసంపద సమకూరుతుందని అన్నారు. చెట్లను ఎక్కడికక్కడ నరకడం, గుట్టలు మాయమవడంతోనే ప్రకృతిలో అనేకమార్పులు వచ్చి వర్షాలు సమృద్ధిగా కురవడంలేదన్నారు. ప్రతీ పౌరుడు తమవంతు బాధ్యతగా ఇంటి పరిసరాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్‌రేంజి ఆఫీసర్(ఎఫ్ఆర్ఓ)లు షైకత్‌హుస్సేన్, షైకత్ అలీ, డిప్యూటీ ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ నర్సింగరావు, సూపరింటెండెంట్ నరేష్ పాల్గొన్నారు.



డీఎఫ్‌వో కార్యాలయ ఆవరణలో మొక్కను నాటుతున్న డీఎఫ్‌వో సీహెచ్ బాలామణి

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువా రం కలెక్టరేట్‌లో ప్రభుత్వభవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాపరిషత్,ఉపాధిహామీ, పంచాయతీ రాజ్ తదితరశాఖల ద్వారా వివిధ ప్రభుత్వభవనాల నిర్మాణం, మరమ్మతుకు మంజూరైన పనులు ఆగస్టులోగా పూర్తిచేయాలన్నారు. అధికారులు సమన్వయంతో నూరుశాతం గ్రౌండిం గ్ పూర్తిచేయాలని ఆదేశించారు. పీఎంశ్రీలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు.

ప్రభుత్వభవనాల్లోకి మార్చిన 73 అంగన్‌వాడీకేంద్రాలకు మరమ్మతులు అవసరమని, ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పగిలిన మిషన్ భగీరథ పైపు లైన్

- జలమయమైన రహదారి



పైప్‌లైన్ లీకై వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

మెట్‌పల్లిటౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ గురువారం పగలడంతో రహదారి జలమయమైంది. రహదారిని ఆనుకొని ఉన్న మెయిన్ పైపులైన్ లీకేజీ కావడంతో భారీగా భగీరథ నీరు రోడ్డుపై ప్రవహించడంతో కాసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామంలోని రహదారులు, ఇళ్లలోకి నీరు ప్రవేశించాయి. స్థానికులు అధికారులకు సమాచారం అందించడంతో మరమ్మతు పనులు చేపట్టారు. కాగా మెయిన్ పైప్ లైను లీకేజీ కావడంతో జిల్లా అంతటికి భగీరథ నీటి సరఫరా ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

గంజాయి పట్టివేత

జగిత్యాల క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాకేంద్రంలో గురువారంటౌన్ ఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించి గంజాయి పట్టుకున్నారు. రాజీవ్‌చౌక్ ప్రాంతంలో పోలీసులను చూసి పెగడపల్లి మండ కేంద్రానికి చెందిన మల్యాలఅజేయ్ అనేవ్యక్తి పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకున్నారు. తనిఖీల్లో 120గ్రాముల గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ద్విచక్రవాహనంతోపాటు గంజాయిని సీజ్ చేసి అజయ్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

మొదలైన ఎంపీటీసీల పునర్విభజన

(5వ పేజీ తరువాయి)

పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గేట్, అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామ పంచా యతీలు, కుందనపల్లి పంచాయతీ పరిధిలోని అక్బర్‌నగర్ గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేసి 60 డివిజన్లకు పెంచారు. దీంతో రామగిరి మండలంలో ఒక ఎంపీటీసీ స్థానం తగ్గనున్నది. సింగరేణి విస్తరణలో పెద్దంపేట్ గ్రామం కూడా ముంపునకు గురయ్యింది. అలాగే మంథని మండలంలో కన్నాల ఎంపీటీసీ స్థానంలో గల రచ్చపల్లి గ్రామ పంచాయతీ సింగరేణి ఓసీపీ 2 విస్తరణలో ముంపునకు గురైంది. ఇక్కడి నిర్వాసి తులకు బిట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు చేశారు. ఈ పంచాయతీని సూరయ్యపల్లి ఎంపీటీసీ స్థానంలోకి మార్చారు. దీంతో కన్నాల ఎంపీటీసీ స్థానంలో ఓట్లు తగ్గగా, ఉప్పట్ల ఎంపీటీసీ పరిధిలో గల మల్లెపల్లి గ్రామ పంచాయతీని కన్నా ల ఎంపీటీసీ పరిధిలోకి మార్చారు. మిగతా మండలాల్లో పెద్దగా మార్పులు, చేర్పులు ఏమీ జరిగే అవకాశాలు లేవు.

కార్పొరేషన్ సిబ్బంది మానవహారం


మానవహారంలో పాల్గొన్న కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది

కోల్‌సిటీ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వంద రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో కార్పొరేషన్ సిబ్బంది మానవ హారం నిర్మించారు. స్వశక్తి మహిళలు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ డివిజన్లలో పిచ్చి మొక్కలను తొలగించి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయ డం, ఇంటింటా చెత్త సేకరణకు సహకరించడం వంటి విషయాలపై అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, శాని టరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, కిరణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజ నీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

నూతన కోర్టు భవనాన్ని పరిశీలించిన జడ్జి

ఓదెల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఈ నెల 13న ప్రారం భించనున్న నూతన కోర్టు భవనాన్ని సుల్తానాబాద్ సివిల్ కోర్టు జడ్జి గణేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టులో ఫర్నీచర్ ఏర్పాట్లు, జడ్జితోపాటు న్యాయవాదులు, కక్షిదారులకు అనుకూలమైన సౌకర్యాలను పరి శీలించారు. న్యాయవాదులు ఆకారపు సరోత్తంరెడ్డి, శ్రీరాములు ఉన్నారు.

రోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్లతో తిరిగితే జరిమానా

ఓదెల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బీటీ రోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్లతో తిరిగితే జరిమానా తప్పదని ఎస్‌ఐ దీకొండ రమేష్ అన్నారు. గురువారం మడక, కనగర్తి గ్రామాల్లో రోడ్లపై తిరుగుతున్న రెండు కేజీవీల్స్ ట్రాక్టర్లను పట్టుకుని రెవెన్యూ కార్యాలయానికి తరలించగా తహసీల్దార్ ధీరజ్ కుమార్ రూ.5 వేల చొప్పున జరిమానా విధించారు. రెండో సారి దొరికితే రూ.10 వేలు, మూడవ సారి రూ.20 వేల జరిమానాతో పాటు కేసు నమోదు చేసి, సీజ్ చేస్తామని అన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టిన అధికారులు

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

సుల్తానాబాద్, జూలై 10: (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణంలో బాబో య్ దోమలు, డ్రైనేజీతో ఇబ్బంది పడుతున్న ప్రజలు శీర్షికన ఈ నెల 9న వార్త ప్రచురితమైంది. ఈ మేరకు అధికారులు స్పందించి గురువారం డ్రైనేజీ లలో పూడికలు తీయించి సమస్య పరిష్కరించారు. అలాగే పోలీస్ స్టేషన్ నుంచి శివాలయం వెళ్లే రోడ్డులో గుంతలు ఏర్పడి బురదమయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న రోడ్డును మున్సిపల్ అధికారులు బాగు చేయించారు. ఈ రోడ్డు గురించి 'ఆంధ్రజ్యోతి'లో చిరు జల్లులకే బురదమ యమైన రోడ్డు శీర్షికన ఈ నెల 8న వార్త ప్రచురితమైంది. మున్సిపల్ అధి కారులు గురువారం ఉదయం రోడ్డుపై మట్టి మొరం పోయించి రాకపోకల కు ఇబ్బందులు కలుగకుండా చేశారు. ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బండి సంజయ్


రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

కళ్యాణ్‌నగర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): దేశ భద్రత,అభివృద్దే లక్ష్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పనిచేస్తున్నారని బీజేపీ రామ గుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. బండి సంజయ్ జన్మదినం సందర్భంగా మార్కండేయకాలనీలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, అపర్ణ, కోడూరి రమేష్, తడ గొండ నర్సయ్య, కోట కుమారస్వామి, నర్సింహారెడ్డి, జక్కుల పద్మ, బూడిద హర్ష, నరహరి, మహేందర్, పెండం సత్యనారాయణ పాల్గొన్నారు.

రక్తదానం చేసిన ఉద్యోగులు

పెద్దపల్లి కల్చరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): జిల్లా ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం పలువురు ఉద్యోగులు రక్తదానం చేశారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వెంక టేశ్వర స్వామి ఆలయ మండ పంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం ప్రవీణ్‌రెడ్డి, కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, జిల్లా పే, బీట్ అకౌంట్స్ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఎలిగేడు, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గ్యాజంగి భాస్కర్ తల్లి గ్యాజంగి శాంతమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు గురువారం జరిగిన దశదిన కర్మకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాం రెడ్డి, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, నాయకులు కొత్తి రెడ్డి శాంత రెడ్డి, బోగిని సతీష్, కవ్వంపల్లి దుర్గయ్య, పెద్ది సమ్మయ్య, పొన్నా ల అనిల్, ఉమా శంకర్, గ్యాజంగి శ్రీనివాస్, కోడూరి కైలాసం పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అంతర్గాం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండా లని, వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని జనరల్ ఫిజిషియన్ నాగరాజు అన్నారు. గురువారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కుందనపల్లిలో టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనే జర్ కోట కరుణాకర్, బాలు, హరీష్, రమేష్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం

కమాన్‌పూర్, జూలై 10(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ జనరల్ బాడీ సమా వేశం మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సానా గార్డెన్ లో అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సం దర్భంగా పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఐ క్యాంపులకు సహకరిస్తున్న రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ చిదురు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపే తీర్మానాలను ఆమోదించినట్లు లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి విజయ కుమార్ తెలిపారు. ఈ సమా వేశంలో సభ్యులు కోలేటి మారుతి, మచ్చగిరి రాము, కోలేటి చంద్రశేఖర్, ముకుంద రాజయ్య, బొజ్జ సాగర్, లైగుచెట్టి చంద్రమౌళి, మాటేటి కుమార్, సొప్పరి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు


ఎరువులు తీసుకెళ్తున్న రైతులు

సుల్తానాబాద్, జూలై 10: (ఆంధ్రజ్యోతి): మండ లంలోని వ్యవసాయ సహకార సంఘాలలో రైతుల కోసం అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచా రు. యూరియా కొరత ఉందనే ప్రచారం మూలంగా రైతులంతా ఒక్కసారిగా గోదాముల వద్దకు మార్కెట్లో ఉన్న ఫర్టిలైజర్ షాపుల వద్దకు బారులు తీరుతు న్నారు. చాలా మంది రైతులు తమ సాగు అవసరా లకు మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో వ్యవసాయాధికారులు, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓలు, డైరక్టర్లు రైతులకు సరైన అవగాహన కల్పిస్తున్నారు. ఎరువుల కొరత ప్రచారాన్ని నమ్మవద్దని ప్రస్తుత అవసరాలకు మాత్ర మే యూరియా తీసుకోవాలని సూచిస్తున్నారు. సుల్తా నాబాద్ మండలంలో సుల్తానాబాద్, చిన్న కలువల, సుద్దాల, కనుకుల, గర్రెపల్లి కేంద్రాలలో సహకార సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి సీజన్‌లో ఎరువుల బస్తాలను రైతులకు అందజేస్తారు. ఈ సీజన్‌లో కూడా మండల రైతుల అవసరాలకు తగ్గట్లుగా ఎరువులు నిలువ ఉంచా రు. ముఖ్యంగా సుల్తానాబాద్ సంఘం గోదాముల నుంచి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులు తీసు కుపోతున్నారు. ప్రతి రైతు తమ ఆధార్, పట్టదారు జిరాక్స్ ప్రతులు చూపించి ఎరువులు పొందవచ్చు

రైతులు ఆందోళన చెద్దవద్దు

సింగిల్ విండో చైర్మన్, శ్రీగిరి శ్రీనివాస్



రైతులు ఎరువుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దు. తమ వద్ద యూరియాతో పాటు అన్ని రకాల ఎరువులు అందుబా టులో ఉన్నాయి. డీఏపీ నానో నిల్వలు కూడా ఉన్నాయి.

అవసరానికి మించి తీసుకోవద్దు

నాగార్జున, వ్యవసాయాధికారి, సుల్తానాబాద్



రైతులు తమ పంటల అవసరా నికి మించి యూరియా, ఇతర ఎరువులు కొనుగోలు చేయవద్దు. ఎకరానికి వంద కిలోల యూరి యా మాత్రమే వాడాలి. ఎక్కువ యూరియా వాడకంతో భూసారం దెబ్బతింటుంది.

ఖని జనరల్ ఆసుపత్రిలో క్లిష్టమైన ఆపరేషన్

కళ్యాణ్‌నగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బుధవారం ఓ మహిళకు క్లిష్టమైన ఆపరేషన్‌ను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. గోదావరిఖనికి చెందిన కావ్య అనే మహిళ బుధవారం ఉదయం ఇంట్లో బాత్‌లో జారిపడ గా మోచేయి నుంచి భుజంపైకి ఉండే ఎముక విరిగి నరంలోకి చొచ్చుకుపోయింది. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన ఆర్థో ప్రొఫెసర్ రాజు ఎముకలో ఇరుక్కుపోయిన నరాన్ని తీసి యధాస్థానానికి తీసుకువచ్చారు.

క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను నాలుగు గంటల పాటు నిర్వహించినట్లు ఆర్థో ప్రొఫెసర్ రాజు తెలిపారు. వైద్యులు ప్రదీప్‌చందర్, హేమంత్, అనస్తీషియా బృందం ఆధ్వర్యంలో విజయవం తంగా చేపట్టినట్లు చెప్పారు. వైద్య బృందాన్ని సూప రింటెండెంట్ దయాల్‌సింగ్, సిమ్స్ మెడి కల్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు అభి నందించారు.

రామగుండం అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే

కోల్‌సిటీ, జూలై 10(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రామగుండం అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తీసుకు వస్తున్నారని రామగుండం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత ల రాజేష్ అన్నారు. గురువారం 31వ డివిజన్‌లో రూ.5లక్షల తో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారం భించారు. ప్రజలకు మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలను మెగురుపర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నా రని చెప్పారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీని వాస్, నాయకులు కాల్వ లింగస్వామి, పాతపెల్లి ఎల్లయ్య ముస్తాఫా, గట్ల రమేష్, యుగంధర్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మందుబాబుల హంగామా

ఓదెల, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందుర్తి యూపీఎస్, కొలనూర్ హైస్కూల్‌లో మంగళ, బుధవారం రాత్రి కొందరు వ్యక్తులు మద్యం సేవించి హంగామా సృష్టిం చారు. పాఠశాలల్లో కొందరు వ్యక్తులు బీర్ టిన్నులను సేవించి, తరగతి వరండాలో పడేసి వెళ్లిపోయారు. ఉదయా న్నే పాఠశాల ప్రారంభం సమయంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మద్యం బాటిళ్లు ఎదురుగా దర్శనం ఇవ్వడంతో పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సాయంత్రం ఆరు గంటలు దాటిన తర్వాత కొందరు ఆకతాయిలు విచ్చల విడిగా పాఠశాలల ఆట స్థలాల్లోకి వెళ్లి మద్యం సేవిస్తూ అలాగే సీసాలను పడేసి పోతున్నారని ఇందుర్తి గ్రామస్థులు తెలిపారు. అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసు కోవా లని గ్రామస్థులు కోరుతున్నారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): స్కూల్ బస్సు కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొట్టిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేశనపల్లి గ్రామా నికి చెందిన బాధితులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. కరీంన గర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొండవెన మానస, సిద్ది ఉపాదేవి, చొప్పరి రాధ, కలవేన కోమలను పరామర్శించి, ఆరోగ్య పరిస్థి తిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

సమాజ మార్గ నిర్దేశకులు గురువులు


గురువులను సన్మానించిన అనంతరం మాట్లాడుతున్న సంజీవ్‌రెడ్డి

పెద్దపల్లి టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): సమాజ మార్గ నిర్దేశకులు గురువులేనని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా జిల్లా బీజేపీ కార్యాలయంలో గురు పూజోత్సవాన్ని కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, కో కన్వీనర్ శ్రీనివాస్ మూర్తి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు.

● సుల్తానాబాద్ : విద్యా బుద్దులు నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువులను వారి సేవలను మరిచిపోవద్దని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు అన్నారు. గురు పౌర్ణమి, వ్యాసపౌర్ణమిని పురస్కరించు కుని స్థానిక వైశ్యభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక మంలో సుల్తానాబాద్‌కు చెందిన రిటైర్డు ప్రభు త్వ ఉపాధ్యాయు అల్లాడి వెంగళరావు, హన్మంతరావు, ఎస్ఎస్‌సీ వనజ, దొడ్ల నర్సయ్య, జగ్గారావు, జగదీశ్వర్ రావు, రాజేంద్ర ప్రసాద్, రమేష్, లక్ష్మీకాంతరావు, నర్సయ్య, అనిచందర్, వెంకటేశం, ప్రభాకర్ రెడ్డి,సత్యనారాయణ తదితరులును ఘనంగా సన్మా నించారు. అలాగే వేద పండితు లు సౌమిత్రి శ్రావణ్ కుమార్, శంకర శర్మ, పారువెల్ల రమేష్ శర్మ తదితరులను కూడా సన్మా నించారు. బీజేపీ పట్టణ అధ్యక్షు లు కూకట్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, సదయ్య , కందు నూరి కుమార్, కొమ్ము తిరుపతి, గుడ్ల వెంకటేశ్, శ్రీగిరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గాం : రామగుండం పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీ పాన గల శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ కన్నూరి సతీష్‌కు మార్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు రాంపెల్లి శ్రీనివాస శర్మ, కోటేశ్వర్, తంబడి శంకర్, రామ న్న, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీవాణి హైస్కూల్‌లో గురుపూర్ణమి పర్వదినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా విద్యారంగంలో చేస్తున్న సేవలకు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మణ్‌కుమార్‌ను పార్టీ నాయకులు సన్మానిం చారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శశికుమార్ మాట్లాడారు. నాయకులు మూకిరి రాజు, ఆకుల కుమార్, పొట్ల వెంకటి, లింగం నాయక్, దాసరి శ్రీనివాస్, గంధం శంకర్, కుమార్, జంజర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్: గురుపూర్ణిమ సందర్భంగా గోదావరిఖని జీఎంకాలనీ మైదానంలో పలు క్రీడల్లో శిక్షణ ఇచ్చే మాస్టర్లను సత్కరించారు. గత 30 ఏళ్ళుగా ఈ ప్రాంతంలో క్రికెట్ క్రీడలో శిక్షణ ఇస్తూ ఎంతో మందికి క్రీడాకారులుగా తయారు చేసిన డి.కి రణ్‌కుమార్ యాదవ్, కరాటే మాస్టర్ రాజేశం, జిమ్ ట్రైనర్ రేడియం శ్రీనివాస్, నర్సింగ్, డ్యాన్స్‌మాస్టర్ గౌరీ శంకర్ లను ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ సన్మానించారు.

ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ వర్క్‌షాప్

ఎలిగేడు, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సులభతర విద్యా బోధనపై వివరించారు. మండల రిసోర్స్ పర్సన్స్ పులి వెంకటేశ్వర్ రెడ్డి, యుగేందర్, భాస్కర్, రాజేష్ కుమార్‌లు శిక్షణను అందించారు. ఈ వర్క్‌షాప్‌ను ఎంఈఓను నరేంద్ర చారి పాల్గొన్నారు.

ఓదెల: విద్యార్థులు తెలుగు, ఆంగ్లం భాషల్లో పట్టు సాధించేలా ప్రధానో పాధ్యాయులు చర్యలు చేపట్టాలని గురువారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ధారళంగా చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వచ్చేలా మాడల్ రీడింగ్ వ్యూహం అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అమ్మవారి ఆలయాల్లో శాకంబరి ఉత్సవాలు


పవర్‌హౌస్‌లోని అమ్మవారి ఆలయంలో అమ్మవారు

మార్కండేయకాలనీ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖనిలోని పలు అమ్మవారి ఆలయాల్లో ఆషాఢ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని గురు వారం శాకంబరి ఉత్సవాలను నిర్వహించారు. గోదావరిఖని బంగ్లాస్ ఏరియాలోని దుర్గదేవి అమ్మవారి ఆలయం, పవర్‌హౌస్‌లోని దుర్గామా త ఆలయంలో అమ్మవారిని, ఆలయాన్ని కూరగా యాలు, పండ్లు, ఆకు కూరలతో శాఖాంబరిగా అలంకరించారు. బంగ్లాస్ ఏరియాలోని అమ్మ వారి ఆలయంలో జరిగిన ఉత్సవాల్లో సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఆల య కమిటీ సభ్యులు, లేడిస్ క్లబ్ సభ్యులు బోనా లతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో లలిత సహస్ర నామములు పారాయణం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదములు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్‌వీ సూర్య నారాయణ, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, బండి వెంకటయ్య, ఆలయ కమిటీ సభ్యులు సుధా, స్వరూప, నీరజ, చిలుక లక్ష్మి పాల్గొన్నారు.

నారుమడుల పరిశీలన

ముత్తారం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్తారంలో వరి నారు మడులను మండల వ్యవసాయ అధికారి అనూష పరిశీలించారు. నారు ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకు రెండు గ్రాముల కార్బం డజిమ్, మాంకోజెబ్ మిశ్రమం మందు కలిసి పిచికారి చేయాలన్నారు. కాండం తొలుచు పురుగుబారినుంచి కాపా డుకోవడానికి కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలని రైతులకు సూచించారు.



కార్మికులకు పర్యావరణపై క్విజ్ పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 10(ఆంధ్రజ్యోతి): ఓసీపీ-1 ఉద్యోగులకు గురువారం యాజమాన్యం పర్యావరణ పరిరక్షణపై క్విజ్ పోటీలను నిర్వహించింది. కార్మికులు మొక్కలు పెంచడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిషే ధించడం వంటివి అలవరచుకోవాలని పీఓ రాజశేఖర్ సూచించారు.

సమష్టి కృషితో లక్ష్యాలను సాధించాలి

● సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్): గౌతమ్ పొట్రు



జీఎంలతో సమీక్ష నిర్వహిస్తున్న డైరెక్టర్(ఆపరేషన్స్)

రామగిరి, జూలా10(ఆంధ్రజ్యోతి):సమష్టి కృషితో నిర్ధేశించిన లక్ష్యాలను సాధించుకోవాలని సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్) గౌతమ్ పొట్రు అన్నారు. గురువారం ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉత్పత్తి, రక్షణ, ఉద్యోగుల సంక్షేమం, రిటైర్మెంట్ బెనిఫిట్లు, కారుణ్య నియా మకాలు, ఉద్యోగుల పదోన్నతి, క్రమ శిక్షణ చర్యలు, భూసేకరణ తదితర అంశాలపై చర్చించారు. తొలుత డివిజన్‌లోని గనులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు డైరెక్టర్‌కు వివరించారు. సింగరేణి నిర్ధేశిం చే లక్ష్యాలను చేరుకోవడానికి తీసుకుంటున్న చర్యలను అధికారులు వివ రించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, బండి సత్యనారయణ, రామ్మోహ న్, సిహెచ్. వెంకటరమణ, రాజశేఖర్, ప్రవీణ్, సత్యనారయణ, చంద్రశేఖర్, కాశీవిశ్వే శ్వరరావు, సుదర్శనం, రాజారెడ్డి, రాజేంద్రకుమార్, గుర్రం శ్రీహరి, మేఘన, డాక్టర్ కళ్యా ణ్ చక్రవర్తి, రాజేశ్వరి పాల్గొన్నారు.

అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును సందర్శన

సింగరేణి సంస్థ ఏపిఏ డివిజన్ పరిధిలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును గురువారం సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్)గౌతమ్ పొట్రు సందర్శించారు. తొలుత ప్రాజెక్టు కార్యాలయం లో జీఎం నాగేశ్వర్‌రావు, గని అధికారులతో సమీక్ష నిర్వహించారు. లాంగ్‌వాల్ గనికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోప్‌వే ద్వారా పని స్థలాలకు వెళ్లి పరిశీలించారు. అనంతరం కార్యాలయం ఆవ రణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు యాదయ్య, జనార్ధన్, రఘురాం, సునీల్‌కుమార్, వివిధ విభాగాల క్లరికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం వద్దు

● సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ బలరాం

గోదావరిఖని, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని, బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ హెచ్చరిం చారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు, సంబధిత కాంట్రా క్టర్లతో ప్రత్యేకించి సమీక్షించారు. మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బీఈఎస్ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డీ సత్యనారా యణరావు, ఈడీ (కోల్ మూమెంట్) ఎస్‌డీ ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్) బీ సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్‌షాప్) ఫ్రిజరాల్డ్, కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

డైరెక్టర్‌ను కలసిన ఐఎన్‌టీయూసీ నేతలు

రామగిరి, జూలై 10(ఆంధ్రజ్యోతి): సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్)గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించి గురువారం తొలిసారి డివిజన్‌లో పర్యటించిన డైరెక్టర్ (ఆపరేషన్స్) గౌతమ్‌పొట్రును ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కొట రవీందర్‌రెడ్డి నేతృత్వంలో ఐఎన్‌టీయుసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలు వాతో సత్కారించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం తిరుపతి, ఎల్లంకి రామారావు, మడ్డి రాజ్‌కుమార్, మేకల మారుతీ, ఉయ్యాల కుమారస్వామి, సదానందం, రవి, సత్రం సమ్మయ్య, బుద్దే సదానందం పాల్గొన్నారు.


డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

గని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి


రక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

గోదావరిఖని, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గనుల్లో ప్రమాదాల నివారణకు సింగరేణి యాజ మాన్యం తగిన చర్యలు చేపట్టాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని చేయాలనిడీఎంఎస్(మైనింగ్) నాగేశ్వర్‌రావు నామవరపు, డీఎంఎస్(ఎలక్ట్రికల్) రాజ్ కుమార్ సూచించారు. గురువారం ఆర్జీ-1 ఏరియా ఇల్లందు క్లబ్‌లో 19వ రక్షణ త్రైప్రాక్షిక సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో డీఎంఎస్‌లు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా గని ప్రమా దాల్లో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్ గత రక్షణ సమావేశంలో మినట్స్‌పై, ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణ పై చర్చించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్(ఆప రేషన్స్) ఎల్‌వీ సూర్యనారాయణ, జీఎం(సేఫ్టీ) చింతల శ్రీనివాస్, డీడీఎంఎస్ (మెకానికల్) దిలీప్ కుమార్, డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) రాజీవ్ ఓంప్రకాష్ వర్మ, డీడీఎంఎస్ (మెకానికల్) కనకం ప్రేమ్ కుమార్, డీడీఎంఎస్ అనికేత్ సింగ్, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన షావల్ ప్రారంభం

రామగిరి, జూలై 10(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసిపి-2లో బిఇఎంఎల్ కంపెనీకి చెందిన నూతన షావల్‌ను ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి సీహెచ్. వెంకటరమణ, అధికారులు చంద్రశేఖర్, రామారావు, రామిండ్ల మనోహర్, బిఇఎం ఎల్ ప్రతినిధి శర్మ, నాయకులు సంపత్, కొటరవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: యంత్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటే మెరుగైన ఉత్పత్తి సాధించవచ్చని ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు అన్నారు. గురువారం ఓసీపీ-1 ఎస్అండ్‌డీ సెక్షన్‌లో నూతనంగా కొనుగోలు చేసిన షావల్ జీఎం ప్రారంభిం చారు. ఉత్పత్తి లక్ష్య సాధనలో యంత్రాల మెయింటనెన్స్ కీలకమని, భారీ యంత్రా లపై విధులు నిర్వహించే ఉద్యోగులు రక్షణ చర్యలు పాటించాలన్నారు.